# భూమి

- ఆకెళ్ల శివప్రసాద్



అశాంతి... మనం పుట్టినప్పటినుండి మన జీవితాల్లో కొమ్మా రెమ్మా భాగమైపోయాయిరా... ఒదులుకోవడం నరకమురా..." అని మాట్లాడలేనట్టుగా వుండిపోయింది కాసేపు.

అమ్మమ్మ సంగతి నాకు బాగాతెలుసు. నాకే కాదు మా బంధువర్గంలో చాలామందికి తెలుసు. ఆవిడ ఓ నిర్ణయం తీసుకుంటే అమలుచేస్తుంది.

సాయంత్రం వరుకు 'భూమి' గురించే పదే పదే చెప్పి, మా బావగారి వూరికి బయలుదేరింది. ఆయన చెవిలో కూడా ఓ మాట వేస్తానని.

సాయంత్రం అమ్మమ్మ ఎక్కిన గుర్రబ్బండి అటు వెళ్లిందో, లేదో, ఇటు మొహంలో కాంతితో 'చక్రపాణి' వచ్చాడు—

మొత్తం సొమ్ము ఆరోజే ముట్టిందిట. ఇక ఈ వూరికి తనకి సంబంధం లేదని పట్నంలో వచ్చే వారంలోనే కిరాణాషాపు ప్రారంభిస్తున్నానని చెప్పాడు.

తను వుండే ఇంటి అడ్రసు ఇచ్చి పట్నం వస్తే రావల్సిందని చెప్పి వెళ్లిపోయాడు.

అటు అమ్మమ్మ—

ఇటు చక్రపాణి—

ప్రపంచ సంగీతంలోని వైరుధ్యరాగాలు ఒక్కేసారి విన్పించిన అనుభూతి గుండెని చుట్టేసింది!

!

* * *

కాకినాడ సంబంధం ఖాయం చేసుకున్నాకా, వచ్చేనెలలో మంచిరోజు చూసుకొని తాంబూలాలు పుచ్చుకుంటామన్నారు వాళ్లు. తాంబూలాల సమయానికి కనీసం ఐదువేలు సర్దుబాటు చేయమన్నారు.

అర్ధరూపాయి నిల్వలేని నేను ఐదువేలు సర్దుబాటు చేయగలనా?

తెలుసున్న వాళ్ళందరి దగ్గర అప్పటికే అప్పులు తీసుకున్నాను, అబ్బాయి చదువు కోసమో, మరో అవసరం కోసమో రాఘవులు గుర్తుకు వచ్చాడు. సుమారు ఐదొందలు కొబ్బరి కాయ ఉంది. కాయకి రెండురూపాయలు ఇచ్చినా వేయి వస్తుంది. అదృష్టం బాగుండి, అదే రోజు రాఘవులు ఊళ్ళోకి వచ్చినట్టు తెలిసింది. ప్రెసిడెంటు గారి యింటి దగ్గర రాఘవులుని మర్చిపోకుండా సాయంత్రం లోపు పొలానికి రమ్మని చెప్పి, పొలం దగ్గరికి వెళ్ళాను.

మొత్తం లెక్క పెడ్తే వంద బోండాలు, నాలుగు వందలు కాయలు వచ్చాయి. ఎండకి నాలుక పిడచ కట్టుకుపోయినా ధైర్యంగా బొండాం తాగే సాహసం చేయలేకపోయాను. బోండాలకి ఖచ్చితంగా కాయకన్నా ఎక్కువ ధర పలుకుతుంది. అవసరానికి రెండురూపాయలు లేని

స్థితి తెలుసు నాకు. పిల్లకాలువ నీళ్ళు తాగాను. రాఘవుల్ని కలవాలనే హడావిడిలో భోజనం కూడా చేయలేదు. కడుపులో ఏదో గా వుంటే ఓ జామకాయ తిన్నాను.

నాలుగవుతుండగా రాఘవులు పొలానికి వచ్చాడు. క్షణాల మీద లెక్క తేల్చాడు. చేతిలో పెట్టిన డబ్బు చూస్తే ఎనిమిది వందలు తేలింది.

బోండాలు వున్నాయిగా, కనీసం వేయి రావాలి. అదే అడిగితే ...గిట్టుబాటుకావడం లేదండి... మునుపటిలా లేవు రోజులు... లారీ వోల్సు రేట్లు పెంచేశారు. ఈసారి చూద్దారీ లెండి... అని వెళ్ళి పోయాడు రాఘవులు.

ఒక చెట్టుని పెంచడం ఎంతకష్టమో నాకుతెలుసు. పెరిగిన చెట్టుకి పురుగు పుట్రా పట్టకుండా కాపాడ్డం మరింతశ్రమ. దేవుడికి వారానికో కొబ్బరికాయ కొట్టడానికి ఎన్నో లెక్కలు వేసేవాడ్ని. కానీ యిప్పుడు

ప్రాప్తం ఎంతవుంటే అంటే వస్తుంది మనసుకి నచ్చచెప్పే ప్రయత్నం చేశాను.

కర్మసిద్ధాంతాన్ని నమ్ముకోలేకపోతే ఏ రైతు వ్యవసాయం చేయలేడోమో?

రాఘవులుని బ్రతిమాలడానికి అభిమానం అడ్డు వచ్చింది. అడిగినా యిస్తాడనే నమ్మకం లేదు.

బోసిపోయిన కొబ్బరి చెట్లు సర్వసంగపరిత్యాగుల్లా కనిపించి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

మిగిలిన డబ్బు ఎలా సమకూర్చడం?

ఆలోచనలతో ఇంటికి చేరేసరికి— ఇంటి ముందు కొత్తగా మెరుస్తూన్న స్కూటర్ వుంది. లోపల నుండి నవ్వులు వినిపిస్తున్నాయి. చక్రపాణి,భార్య పట్నం నుండి వచ్చారు. కొత్త బట్టల్లో మెరిసిపోతున్నారు.

కూపస్థమండూకంలా ఎంతసేపు పొలం నాగలి, గట్టూ అంటే అభివృద్ధి వుండదు. శంకర్రావుగారు... మీరు పొలం అమ్మేయండి... అమ్మాయి పెళ్ళినిశ్చయమయిందని తెలిసింది... హాయిగా పెళ్ళి చేసేయొచ్చు...కాస్త డబ్బుని పెట్టుబడిగా పెట్టి వ్యాపారం చేస్తే లక్షలు గడించవచ్చు... అని ఎన్ని రకాలుగా భూమి అమ్మడం వల్ల లాభాలు వున్నాయో చెప్పాడు. అంతే కాదు మీరు వూఁఅనండి... మిగిలిన వ్యవహారమంతా నేను చూసుకుంటాను... నా వ్యాపారంలో పది పైసలు వాటా యిస్తాను అని కూడా అన్నాడు. నేనేమీ మాట్లాడలేదు. వాళ్ళు వెళ్ళిపోయాకా మా ఆవిడ అందుకుంది, వ్యవసాయం వద్దు వ్యాపారం ముద్దు అని.

వ్యవసాయం వద్దా? భూమిని వొదులుకోవడమా?... ఊపిరిలో ఊపిరిగా కలిసిపోయిన ఈ భూమిని వదలడమా? బాల్యం ఆ పొలం ఉయ్యాలలో గడిచింది... మామిడిచెట్టు కొమ్మలకి కట్టిన ఉయ్యాల కళ్ళ ముందు కదిలింది... యవ్వనం ఆ పొలం లోనే గడిచింది... వెచ్చటి ఊహల నెచ్చెలి వూసులెన్నో చెప్పింది... యిప్పుడు ఈ ఆకురాలు సమయంలో బాధ్యతల పురుగులు చుట్టుముట్టాయని వ్యవసాయానికి



"భలే ఆశ్చర్యంగా ఉందండీ ఎదురింటి పార్వతమ్మ మన చంటోడ్ని నిన్నటినుంచి ముద్దులతో ముంచేస్తోంది"

"ఆశ్చర్యం ఏముంది? రేపోమాపో నీ దగ్గరకు అప్పు కోసం వస్తుంది చూడు" చెప్పాడు సైకాలజిస్టు శివరావ్.

తిలోదకాలు యివ్వడమా?

రాత్రంతా ఆలోచిస్తూనే ఉన్నాను...

రుక్మిణి పెళ్ళి చేయడం ఎలా?

ఎంతమంది దగ్గర అప్పు తెస్తాను?

తెచ్చినా ఎప్పటికి ఎలా తీరుస్తాను?

...

అమ్మడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు!

చక్రపాణిని కలవడానికి బస్సులో వెళ్దామని నిర్ణయించుకున్నాను.

అమ్మాలని నిర్ణయించుకున్నాకా ఏమీతోచనట్టు అయిపోయి పొలంలోనే మధ్యాహ్నం వరకు గడిపాను. చెట్టుచెట్టుని పుట్ట పుట్టని క్షమించమన్నట్టుగా ప్రార్థించాను. కన్నీళ్ళు ఆపుకొనే ప్రయత్నం ఏమాత్రం చేయలేక పోయాను. గుండెబరువెక్కి పోయింది. మనసు ఖాళీ అయిపోయింది. రేపో మాపో నా శరీరంలో భాగంగా అయిపోయిన భూమి దూరమైపోతుంది. నేను తట్టుకోగలనా? తట్టుకుని బ్రతకగలనా?

భవిష్యత్తు ఏమిటి?

పిచ్చెక్కినట్టైపోయింది. యింటికి చేరి భోజనం సహించక అశాంతిగా అరుగుమీదపచార్లు చేస్తున్నాను. ...వుత్తరమండి... అంటూ కార్డు యిచ్చి వెళ్ళిపోయాడు పోస్ట్‌మేన్. అమ్మమ్మ దగ్గర నుండి వచ్చిన వుత్తరమది. రెండేరెండు వాక్యాలు, నేను క్షేమం వెంటనే మా వూరురా అని రాసివుంది. చక్రపాణి వుండే పట్నానికి దగ్గర్లోనే అమ్మమ్మ వుంది. తాతయ్య కాలం చేసినప్పటినుండి అక్కడే ఉంది. మాధవం కూడా అక్కడే వుద్యోగం చేస్తున్నాడు.

రాత్రికి అమ్మమ్మ వాళ్ళ వూళ్ళో వుండి వుదయాన్నే పట్నం చేరాలని నిర్ణయంతీసుకున్నాను.

నాలుగు గంటలబస్సు లో బయలుదేరి ఆరింటికి అమ్మమ్మ వూరు చేరుకున్నాను. మాధవాన్ని బ్యాంకులోనే కలుసుకుంటే అమ్మమ్మ ఆ వూర్లోనే పొలం కొందని చెప్పి ఎలా వెళ్ళాలో కూడాచెప్పి అమ్మమ్మ అక్కడే వుందని కూడా అన్నాడు. నేనుమాధవం చెప్పిన గుర్తుల ప్రకారం పొలం దగ్గరికి చేరుకున్నాను.

...రా..రా...అందిఆనందంగా. పాదులుతీసి కొబ్బరి మొక్కలు పాతుతోంది.

కుశల ప్రశ్నలు పూర్తయ్యాయి.

నాపొలం అమ్మేయాలనుకుంటున్నానే... క్లుప్తంగా విషయం చెప్తున్నట్టుగా అన్నాను.

వినకూడని విషయం విన్నట్టు అమ్మమ్మ వణికిపోయింది.

అవునమ్మమ్మా... బాధగా అన్నాను.

...అదేం పనిరా... నిక్షేపంగా వున్న భూమిని అమ్మేయడమే మిటిరా?... వద్దురా బాబు వద్దు మనం భూమిని అమ్ముకుని బ్రతుకలేమురా... తరాలుగా ఈ నేలతల్లే రక్షిస్తోందిరా... ఇది కామధేనువురా... కల్పవృక్షంరా... అక్షయపాత్రరా... వద్దురా... అమ్మొద్దు... ప్రతి వాళ్ళు వ్యాపార మనో, మరొటనో భూమిని వదిలేస్తే ఈ తల్లి అనాధ అయిపోతుందిరా... పచ్చటి పొలాలు పోయి మట్టి దిబ్బలు మిగులుతున్నాయి... చెట్లు పుట్టలు పోయి విలయం వస్తుందిరా... ఎంత మంది చెమటోడిస్తే ఈనాటికి ఈ ఆకారానికి వచ్చాయిరా... వద్దురా వద్దు... అని బెంగపెట్టుకుంటూన్నట్టు

...అయినా అంత అవసరం ఏమొచ్చిందిరా... అంది.

అమ్మాయి పెళ్ళి విషయం, అబ్బాయి చదువు విషయం అన్నీ చెప్పాను. విషయం విని

...వాటికోసం అమ్మడమా? వద్దురా ఈ భూమి కొనగాయింకా మిగిలింది అది నీకు యిస్తాను తాంబూలాల సమయానికి అడిగింది యిచ్చెయ్. హామీయిస్తున్నట్టుగా అంది.

కానీ... పెళ్ళికి, చదువుకి తప్పదమ్మమ్మా... విషాదంగా అన్నాను.

...ఏం బెంగ పెట్టుకోకురా... ప్రస్తుతానికి తాంబూలాల వరకు కానియ్... అంతదాకా భూమి అమ్మే విషయం ఆలోచించకు.. ఆతరువాత అన్నీ అవే సర్దుకుంటాయి...నేనున్నాగా... భూమిని అమ్మకుండా ఏదొక ఏర్పాటు చేస్తాను... దృఢంగా అంది.

ఆమె మాటలకి నాకు ధైర్యం వచ్చింది. అమ్మాలనుకున్నా మళ్ళీ నమ్ముకున్న భూమే గెలిచింది.

తాంబూలాలకి అమ్మమ్మరూపంలో ఆదుకుంది.

పచ్చటి చెట్టుపై నుండి వచ్చిన చల్లని పిల్లగాలి కెరటాలు తేలికయిన మనసుని తాకేసరికి

తల్లి పొత్తిళ్ళలో ఒదిగిపోయిన పసిపాపలా భూమిని అప్యాయంగా తాకాను. ★